కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది: ఉప్పల శ్రీనివాస్ గుప్త

విశ్వంభర, నాగోల్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులను అన్ని విధాలా అండగా వుంటుంది అని టి పీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. క్రీడా రంగంలో మహిళలకు ప్రోత్సాహం అందించే దిశగా నిర్వహిస్తున్న అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ నేషనల్ సైక్లింగ్ లీగ్ పోటీలను నాగోల్ బండ్లగూడ లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు క్రీడల్లో ముందుకు రావడం ఎంతో ఆనందదాయకమని, కేంద్ర ప్రభుత్వం క్రీడలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి , శంతన్, సెంట్రల్ వాటర్ బోర్డ్ రీజనల్ డైరెక్టర్ నల్లి జ్యోతి కుమార్ , వోబులేశ్ యాదయ్య , మేజర్ జనరల్ శ్రీనివాస్ , నిర్వహకులు శ్రీకాంత్, పాషా పలువురు క్రీడా ప్రముఖులు, నాయకులు, క్రీడాకారిణులు కోచ్ లు స్థానికులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో పాత నేరస్తుడి అరెస్ట్

విశ్వంభర, నాగోల్ : నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంట్లో చొరబడి నగలు, విలువైన వస్తువులు దొంగిలించిన ఓ పాత నేరస్తుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ వెల్లడించిన వివరాల ప్రకారం...ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి సాయి నగర్ లలిత నగర్ కు చెందిన కొమ్మెర నవీన్ (20) అని యువకుడు నాగోల్‌లోని ఎకోపాలిట్ అపార్ట్‌మెంట్ నాల్గవ బ్లాక్, ఐదవ అంతస్తులో నివసిస్తున్న రమాకాంత్ కౌశిక్ ఇంట్లోకి కిటికీ గ్రిల్ తొలగించి చొరబడ్డాడు. కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో మరో బెడ్‌రూమ్‌లోని కబోర్డ్‌లో ఉన్న రమాకాంత్ కౌశిక్ తల్లికి చెందిన సుమారు పదిన్నర తులాల బంగారు నగలు ఒక నెక్లెస్, రెండు లాంగ్ చైన్లు, ఒక బ్రాక్ బీడ్స్ చైన్, గాజులు, ఉంగరాల తో పాటు హెచ్ ల్యాప్‌టాప్‌ను దొంగిలించాడు. ఒక యాక్టీవా బైక్‌ను అపహరించినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను వివిధ కోణాల్లో పరిశీలించి నిందితుడిని గుర్తించారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. దొంగిలించిన నగలు, ల్యాప్‌టాప్, యాక్టీవా బైక్‌ను స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడిపై నాగోల్, హయత్‌నగర్, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ల లో గతంలో కూడా కేసులు ఉన్నాయని, ఇటీవలే జైలు నుంచి విడుదలై మళ్లీ దొంగతనానికి పాల్పడినట్లు సీఐ తెలిపారు. కేసును ఛేదించిన డీఐ రుద్వీర్, డీఎస్ఐ నరసింహ, కానిస్టేబుళ్లు సుభాష్, సాయిష్, క్రైమ్ రైటర్ మౌనికలను సీఐ అభినందించారు.

ఘనంగా అవంతి డిగ్రీ పీజీ కళాశాల వార్షికోత్సవాలు

విశ్వంభర, ఎల్బీనగర్ : పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకొని నేటి విద్యార్థులు తమ బలం బలహీనతలను అవకాశాలను సవాలుగా తీసుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం సూచించారు. నాగోల్ లో కల్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో అవంతి డిగ్రీ పీజీ కళాశాల వార్షికోత్సవం వేడుకలు సోమవారం తరంగ్ 2కే26 పేరిట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని నేటి విద్యార్థులు సమాజంలోని సమస్యలకు పరిష్కారాలు చూపే విధంగా వినూత్న ఆలోచనలు చేసి తల్లిదండ్రులకు గురువులకు గౌరవం తీసుకురావాలన్నారు. అవంతి గ్రూప్ చైర్మన్, మాజీమంత్రి ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాలలో ఇస్తున్న ప్రత్యేక శిక్షణ కారణంగా 80 శాతానికి పైగా విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి సెక్రెటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ మానవ మెదడుకు భావోద్వేగాలు ఉంటాయని అది ఎప్పటికీ ఏ ఈ కంటే గొప్పదే అని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు శిక్షణ పొందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరింపజేశాయి. క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీవీ సీఈఓ వై.రాజశేఖర్, కళాశాల సెక్రెటరీ డాక్టర్ ఎం.ప్రియాంక, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రాకేష్, అలీముద్దీన్, విజయ్ కుమార్, రోషన్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ల ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ గంట సుదర్శన్‌ని కొత్తపేట బాబు జగ్జీవన్ రామ్ భవన్లో సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టుపాక అశోక్, కొమ్మ రాజశేఖర్, ఇరుగు నాగరాజు, పాల్వాయి రాజు, మంద వీరన్న.

టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు, టీఎస్ బిసిఎల్ మాజీ చైర్మన్ దేవీ ప్రసాద్ పుట్టిన-రోజు ను పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. (విశ్వంభర, గజ్వేల్)

2027 తర్వాతే జిల్లాల పునర్ వ్యవస్థీకరణ



విశ్వంభర, తెలంగాణ బ్యూరో: రాజకీయాల్లో నాయకుడి పట్ల విశ్వాసం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికలకు ముందు పిఠి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మొదలు పెట్టి 1400 కి.మీ మేర సాగిందన్నారు. నాడు ఇక్కడి ప్రజలు ఇచ్చిన ధైర్యంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని తాము అధికారంలోకి వచ్చాక ఆదిలాబాద్ జిల్లా మీద ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఇవాళ భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిఠిలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు..నిరంకుశత్వం మీద పోరాడిన వీరులు ఉన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని ఆ తర్వాత అభివృద్ధిపైనే పార్టీలకు అతీతంగా పని చేస్తున్నామన్నారు.

అందుకే ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు అవకాశం..

తమ సమస్యలు, ప్రశ్నలు లేవనెత్తి ప్రభుత్వం నుంచి పనులు సాధించుకునేలా చట్టసభల్లోనూ అవకాశం ఉండాలని బహిరంగ వేదికలపై కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎంపీలను మాట్లాడిస్తున్నామన్నారు. ఈ సంప్రదాయాన్ని తెలంగాణలో కొనసాగించాలనుకుంటున్నాం. తెలంగాణ అంటే రాజకీయ విలువలకు వేదిక, పరస్పర గౌరవానికి ప్రతీక అని ఈ దేశానికి ఆదర్శంగా నిలబడేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. గతంలో ఇలాంటి సంస్కృతి ఉండా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అధికార పక్షం మీటింగ్ ఉంటే ప్రతిపక్ష నేతలను నిర్భందించేవారు. ప్రజాపాలనలో ప్రతిపక్షాలకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. కొంత మంది మైక్ దొరికితే ఏం మాట్లాడుతున్నామో విచక్షణ కోల్పోయి మాట్లాడితే పేదలకు నష్టం జరుగుతుందన్నారు. పద్ధతి ప్రకారం పద్ధతి ప్రకారం లేవనెత్తితే పరిష్కారం లభిస్తుందన్నారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధి..

ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలకు నిధులు, పథకాలు మంజూరు చేస్తున్నామని అక్కడ మా ఎమ్మెల్యేలు లేకపోయినా అక్కడి ప్రజలు మావారు అని అన్నారు. బోథ్, నిర్మల్‌లో మా ఎమ్మెల్యేలు లేరని అయినా అక్కడ అభివృద్ధి ఆగడం లేదన్నారు. మా పార్టీకి ఓటు వేస్తేనే అభివృద్ధి చేస్తామని చెప్పడం లేదన్నారు. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ. 10 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు.

జిల్లాల పునర్వ్యవస్థీకరణపై..

కేంద్ర ప్రభుత్వం మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల సరిహద్దులు మార్చవద్దని ఆదేశాలు ఇచ్చింది. 2027 మార్చి 31 వరకు వీటిలో మార్పులు అవకాశం లేదన్నారు. ఆ తర్వాత ప్రభుత్వం ఓ జ్యుడిషియల్ కమిషన్ వేసి బోథ్ ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా మార్చాలనే డిమాండ్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు.

తొందరలోనే తమ్మిడి హెట్టి నుంచి ప్రాణహిత..

తొందరలోనే తమ్మిడి హెట్టి నుంచి ప్రాణహిత ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామన్నారు. ఆదిలాబాద్ ను నీళ్లు ఇచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటామన్నారు. ప్రాణహిత ప్రాజెక్టును ప్రారంభించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సర్వేలు చేయిస్తున్నారు. అంచనాలు సిద్ధం అవుతున్నాయన్నారు.

ఆదిలాబాద్ కు ఎయిర్ పోర్టు..

తొందరలోనే ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్టు రాబోతోందన్నారు. వీలైతే జూన్ 2వ తేదీన శిలాఫలకం వేసే బాధ్యత తీసుకుంటామన్నారు. ఈ ప్రాంతాని పర్యాటక ప్రాంతంగానే కాగు వేలాది ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడ ఏర్పాటు చేయబోతున్నామ్నారు. తద్వారా ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించబోతున్నామన్నారు. ఇందుకు సంబంధించిన భూ సేకరణ వేగంగా జరుగుతోందన్నారు. తొందరలోనే ఆదిలాబాద్‌లో యూనివర్సిటీ నిర్మించి ప్రారంభోత్సవానికి త్వరలోనే మళ్లీ వస్తానన్నారు. బాసర ఆలయాన్ని విస్తరించే పనులను ప్రారంభించుకున్నామన్నారు. దేశంలోనే బాసర ఆలయాన్ని గొప్పగా తీర్చిదిద్దడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి రెండు నెలలోకో సారి ఈ జిల్లాకు వస్తూనే ఉంటానని వచ్చినప్పుడల్లా నిధులు తెస్తునే ఉంటామన్నారు.

ఈనెల 10 నుంచి 25 వరకు

కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలు

ప్రతి గ్రామంలోని క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకురండి

కేసీఆర్ క్రీడా స్ఫూర్తిని సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలి

మాజీ ఎం.పీ. బోయినపల్లి వినోద్ కుమార్

విశ్వంభర, సిరిసిల్ల : రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఈనెల 10 నుంచి 25వ తేదీ వరకు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్స్ జరగనున్నాయని, ఈ క్రికెట్ టోర్నమెంట్ ను దిగ్విజయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ క్రీడాకారులకు, యువతకు, ప్రజలకు పిలుపు నిచ్చారు.సోమవారం సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్ లో వినోద్ కుమార్ కెసిఆర్ కప్ క్రికెట్ పోటీల పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, 12 మండలాల నుంచి 157 జట్లు 175 మ్యాచ్ లను ఆడుతాయని, ఇందులో 2512 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు.రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని 12 వేల గ్రామాల్లో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారని, యువకులు ప్రతినిత్యం ఆట పోటీల్లో భాగం పంచుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు కృషి చేశారని వినోద్ కుమార్ పేర్కొన్నారు. అయితే గత రెండున్నర సంవత్సరాల నుంచి గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు మురికి కూపాలుగా మారి పిచ్చి మొక్కలతో నిండిపోయాయని వినోద్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణం గ్రామాల్లోని క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకొని రావాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చూపిన క్రీడా స్ఫూర్తిని సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలని వినోద్ కుమార్ సూచించారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్స్, సెస్ డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యను వ్యాపారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్ బి నగర్ ఇంచార్జి బొంగు వెంకటేష్ గౌడ్

విశ్వంభర, హైదరాబాద్: విద్యను వ్యాపారం చేస్తూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తు దోపిడికి పాల్పడుతున్నారని ఇబ్రహీంపట్నం ఏవీఎన్ లేక్ ఫీల్డ్ అనే కార్పొరేట్ గ్లోబల్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి హోదాలో వెళ్లడం సిగ్గుమాలిన చర్య అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం ఇస్తే విద్యా శాఖను తన గుప్పెట్లో పెట్టుకుని విద్యను వ్యాపారమయం చేస్తున్నదని అన్నారు. ఇంటర్నేషనల్ గ్లోబల్, ఎక్సెల్ ప్రీమియం,ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అనే కొత్త కొత్త పేర్లతో కార్పొరేట్ విద్యను అరికట్టడం పోయి ముఖ్యమంత్రి హోదాలో ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో గ్లోబల్ స్కూల్ అనే పేర్లు పెట్టడం చట్ట విరుద్ధమని తెలియ జేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఫీజులు దోపిడీ చేసే కార్పొరేట్ విద్యా సంస్థల ప్రారంభోత్సవానికి వెళ్లడం ఒకవైపు ప్రవేట్ స్కూల్లో చదువుకో వద్దు అనడం మరోవైపు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ఏవీఎన్ లేక్ ఫీల్డ్ అనే కార్పొరేట్ గ్లోబల్ విద్యాసంస్థ ఎల్కేజీకి 5 లక్షల రూపాయలు ఫీజులు వసులు చేస్తున్నగాని వాటిని అరికట్టలేని ప్రభుత్వం ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవానికి వెళ్లడం ప్రజలకు,విద్యార్థులకు ఏమి సంకేతం ఇస్తున్నట్లు అని దుయ్యబట్టారు. ప్రజాపాలన ప్రభుత్వమని ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తానని నీతులు చెప్పి విద్యాశాఖను రెండు సంవత్సరాలు తన దగ్గర పెట్టుకొని విద్యా శాఖను సమీక్ష చేయకుండా ముఖ్యమంత్రి మరోవైపు కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రంగారెడ్డి వియ్యంకుడు బిజెపి ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డికి సంబంధించిన ఏబీఎన్ లేక్ ఫీల్డ్ అనే గ్లోబల్ స్కూల్ ప్రారంభోత్సవానికి వెళ్లడం డిపిఎస్ స్కూల్ పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేయడం అలాంటి వ్యక్తులకి మళ్లీ ఏవిఎన్ గ్లోబల్ లేక్ ఫీల్డ్ అనే విద్యా సంస్థను ప్రోత్సహించడం దీన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది అని అన్నారు.

బాసర క్షేత్రంలో సీఎం రేవంత్‌రెడ్డి.. ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ

విశ్వంభర, బాసర: నిర్మల్ జిల్లా బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు దర్శించుకుంది. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం.. మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. తర్వాత ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. రూ.225 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని పునరభివృద్ధి చేసేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ఈ ప్లాన్‌లో ఆలయ రీడెవలప్‌మెంట్ నమూనాలోని ఒక భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసింది.

బడంగ్‌పేట్ మున్సిపల్ పరిధిలోని గుర్రంగూడ వాసులు తమ ప్రాంతంలో వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

చైతన్యపురిలో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశ్వంభర, ఎల్బీనగర్ : భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డివిజన్ అధ్యక్షులు నవీన్ యాదవ్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా ముఖ్య అతిథిగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రం లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రుద్రారపు శంకర్ , సీనియర్ నాయకులు వినోద్ యాదవ్ , నరేందర్ రెడ్డి , వెంకన్న , కుల్దీప్ జైన్ , ఉపేందర్ అన్న , కొల్లూరు నవీన్ , ఉదయ్ , శ్రీనివాస్ కృష్ణ , ఉలిపే శివ , రాజేష్ , జంపాల రాజు , నితిన్ , మధు , వేణు చారీ , శివ ఓజా , అంజిబాబు , వెంకట రమణ పాల్గొన్నారు.

తెలంగాణలో గోరక్ష చట్టాలను కఠినంగా అమలు చేయాలి

- విశ్వహిందూ పరిషత్ డిమాండ్

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో గోరక్షణ చట్టాలను మరింత కఠినంగా, సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి బృందం సోమవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గోమాత భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయ ఆధారిత జీవన విధానానికి ప్రతీక అని పేర్కొన్నారు. గోవు కేవలం ఒక జంతువు మాత్రమే కాకుండా, భారతీయ జీవన తత్వంలో పూజనీయ స్థానం కలిగిన పవిత్ర ఆరాధ్యరూపం అని తెలిపారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గోవుల అక్రమ రవాణా, అక్రమ వధ, చట్టవిరుద్ధ మాంస రవాణా వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సానుకూలంగా స్పందించిన చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ.. గోహత్య నిషేధ చట్టాలను కఠినంగా అమలయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు పగుడాకుల బాలస్వామి, రమేష్ , సుభాష్ చందర్, స్వామీజీలు దుర్గానంద, సర్వేశ్వర శివయోగి అంబిక, రంగనాథ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ జూకోరి రమేష్

విశ్వంభర, మాడుగుల పల్లి : మాడుగులపల్లి మండలం ఇందుగల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురీ రమేష్ , డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం కు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వమే ధాన్యాన్ని తీసుకొని రైతుల ఎకౌంట్లో దాదాపు 15 రోజుల్లోనే డబ్బు జమ చేస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో సంగీత, పిఏసిఎస్ సీఈవో భిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కల్లు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కట్ట అనురాధ శ్రీనివాస్ రెడ్డి, మునుగోటి యాదయ్య, ఇంద్రారెడ్డి, పందిరి సతీష్, ఏదుకొండలు, నగేష్, సైదులు, జగన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.